## బాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే అరెస్టు

### సీఎం సురేష్‌నాయుడు

ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రోజురోజుకు వస్తున్న ఆదరణ ను చూసి ఓర్వ లేకనే ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయనను అరెస్టు చేసి జైలుకు పంపారనిటిడిపి రాష్ట్ర నాయకుడు సీఎం సురేష్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ ఆవరణంలో శుక్రవారం టిడిపి నాయకులు నిరసదీక్ష చేపట్టారు. ఈ సందర్భంలో సురేష్ నాయుడు మాట్లా డుతూ రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యమంత్రి నీ అసహ్యించు కుంటున్నారని, చంద్రబాబు నాయుడుకు తమ సానుభూతిని మద్దతును తెలియజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి కడప పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ ముక్తియార్, రాజుపాలెం మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు శెట్టి పల్లె ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నల్లబోతుల నాగరాజు ఈ నిరసన దీక్షలో పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రభాత వార్త

శనివారం 16 సెప్టెంబర్ 2023


## పోలీసులతో ఉద్యమాలు ఆపలేరు

### కడప జిల్లా టిడిపి జిలా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి

రాయచోటి, సెప్టెంబర్‌బర్15,ప్రభాత వార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పోలీసుల ద్వారా ఉద్యమాలను ఆపాలని ప్రయత్నిస్తే ఆగవని ప్రజలు స్వచ్ఛందంగా రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారని కడప జల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మల్లెల లింగా రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని బోస్ నగర్‌లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రమేష్ కుమార్ రెడ్డి ఆద్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షా సిబిరానికి ఆయన హాజరై సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని ఓటమి భయంతోనే దుర్మార్గమైన ఆలోచన చేపట్టినట్లు ఆరోపించారు. తయ నాయకుడు నారా చంద్రబాబు నాయడు మచ్చ లేని నాయకుడుగా క్లీన్ షీట్‌తో బయటకు వస్తారన్నారు. అనంతరం రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్గ రాజకీయ చరిత్ర ఉన్న చంద్రబాబు నాయుడు నిప్పులా బ్రతికే తన రాజకీయ జీవితంలో ఏ రోజు అవినీతి మరక ఆయనకు అంటలేదని తెలిపారు. రిలే నిరాహార దీక్షలో సిపిఐ నాయకులు పాల్గొని సంఘీ బావం తెలిపారు.

# ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం

### జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, కలెక్టర్ విజయ్‌రామరాజు



మైదుకూరు సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

గ్రామ స్థాయిలోని సమస్యలను.. మండల స్థాయిలోనే అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులకు సూచించారు. శుక్రవారం మైదుకూరు మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు.. మైదుకూరు ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి, జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, బద్వేలు ఆర్డీవో వెంకట రమణలు.. హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు.. గ్రామ స్థాయి సమస్యలు.. మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా.. మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్కో మండలంలో.. "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా.. ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం మొత్తం మైదుకూరు మండలం చేరుకోవడం జరిగిందని ఈ ప్రాంత ప్రజలందరూ "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్జీలకు అందించే పరిష్కార నివేదికలు.. స్పష్టంగా ఉండాలని.. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి మాట్లాడుతూ.. నిజమైన ప్రజల వద్దకు పాలన ఈ రోజు మైదుకూరు పట్టణంలో ప్రత్యక్షంగా, సుస్పష్టంగా దర్శనమిస్తోందని ప్రశంసించారు. జిల్లా స్థాయి అధికారులు మొత్తం మైదుకూరు మండలంలో తిష్టవేసి.. గ్రామాల్లో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. స్థానిక ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోహం చేసుకోవాలన్నారు. గ్రామ సచివాలయాల్లోనే స్థానిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న కలెక్టర్, జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.

**ప్రెస్ క్లబ్ కోసం స్థలం కేటాయించాలని పాత్రికేయుల వినతి..**

మైదుకూరు మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని మైదుకూరు నియోజకవర్గ, మండల పాత్రికేయులు జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజుకు అర్జీ ద్వారా విన్నవించారు. అందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ రాష్ట్ర సమాచార కమిషనర్ మైదుకూరు మండల కేంద్రంలో తప్పకుండా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి కేటాయిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, మండలాధ్యక్షులు థామస్, ఉప మండలాధ్యక్షులు రఘురామిరెడ్డి, తిప్పిరెడ్డిపల్లె సర్పంచ్ బండి నాగేంద్ర ప్రసాద్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, మైదుకూరు పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

# అయిదుగురు మృతి



**11 మందికి తీవ్రగాయాలు...7గురి పరిస్థితి విషమం...అందరూ కర్ణాటక వాసులే.**

కేవి.పల్లె, సెప్టెంబరు 15 ప్రభాతవార్తః



అన్నమయ్య జిల్లా కేవి.పల్లె మండలంలోని కడప .. చిత్తూరు జాతీయ రహదారి మఠంపల్లె వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు కర్ణాటక రాష్ట్రం బెల్గామ్ జిల్లా అత్తినికి చెందిన 16 మంది తుఫాన్ వాహనంలో తిరుమలకు దర్శనం నిమిత్తం బయలుదేరారు. గురువారం తిరుగు ప్రయాణమయ్యారు. శుక్రవారం తెల్లవారు జామున 3గంటల ప్రాంతంలో వీరు ప్రయాణిస్తున్న వాహనం అన్నమయ్య జిల్లా కెవిపల్లె మండలం మఠంపల్లె వద్దకు రాగానే లారీఢీకొట్టింది. సంఘటనలో తుఫాన్‌లో ప్రయాణిస్తున్న అయిదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. 11మంది తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న అన్నమయ్య జిల్లా ఎస్పి కృష్ణారావు, డిఎస్పి మహ బూబ్ బాషా, తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృత దేహలను, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. ఎస్పి వెంట కలకడ సిఐ నాగేంద్ర, ఎస్ఐలు తిప్పేస్వామి, లోకేష్ ఉన్నారు. కె.వి.పల్లె ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అవ్వాతాతలకు అండగా ముఖ్యమంత్రి జగన్

### నూనత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి



రామాపురం సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



అవ్వా తాతల ఆనందమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రామాపురం మండల కేంద్రంలో జరిగిన నూతన పెన్షన్ల పంపిణీ లో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎంపిపి గడికోట జనార్దన రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మలిసందెలో ఆసరా కోసం ఎదురు చూసే అవ్వాతాతలకు సీఎం జగన్ అండగా నిలుస్తున్నారన్నారు. వారికిచ్చే వృద్ధాప్య పింఛన్ల మొత్తాన్ని ఇచ్చిన మాట ప్రకారం పెంచుతూ ఇళ్ల వద్దే పింఛన్లు అందజేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేదల పక్ష పార్టీ అని అన్నారు.ఏ ఒక్క పెన్షన్ తొలగించ కుండా కొత్త పెన్షన్ల ను మంజూరు చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని నిరూపించారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒకరు చనిపోతే కానీ మరొకరికి పేన్షన్ ఇచ్చేవారుకాదన్నారు. మహనేత వైఎస్ఆర్ సాచురేషన్ పద్ధతిలో అర్హులైన వారందరి పేన్షన్లు మంజూరు చేశా రన్నారు. జగన్ పాలనలో సచివాలయం, వాలంటరీ వ్యవస్థలు, అమ్మఒడి, డ్వాక్రా రుణ మాఫీ, చేయూత, రైతు భరోసా పథకాలును పెట్టి నేరుగా ప్రజల ఖాతాలలో జమ చేస్తున్నారన్నారు. వినాయక చవితి పండుగ ముందర నూతన పెన్షన్లు అందుతుండడం సంతోషంగా ఉందన్నారు.

**నియోజకవర్గంలో 2271 నూతన పెన్షన్లు మంజూరు**

రాయచోటి నియోజక వర్గంలో ప్రస్తుతం నూతనంగా 2271 పెన్షన్లు మంజూరు అయ్యాయన్నారు. రామాపురంలో 321 పెన్షన్లు మంజూరు అయ్యాయన్నారు.వినాయక చవితి పండుగ సమయంలో నూతన పెన్షన్ల మంజూరుతో వృద్దుల కళ్ళలో సంతోషాలు కనపడుతున్నాయన్నారు. ఎంపిడిఓ హైదర్ వలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి, వైస్ ఎంపిపిలు రవిశంకర్ రెడ్డి, బాబు, సర్పంచులు, ఎంపిటిసిలు ,నాయకులు పాల్గొన్నారు.

**పేదల జీవితాల్లో ఆనందం సంతోషం ప్రభుత్వ లక్ష్యం : శ్రీకాంత్‌రెడ్డి**

రాయచోటి, సెప్టెంబర్15,ప్రభాత వార్త:

పేదల జీవితాల్లో ఆనందం సంతోషం చూడాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయం అని మాట తప్పని మడయ తిప్పని నేతగా సీయం జగన్ చరిత్రలో నిలుస్తారని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయంలో నూతన పెన్షన్ల పంపిణీలో మున్సిపల్ చైర్మెన్ ఫయాజ్ బాషతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల జీవితాల్లో ఆనందం, సంతోషం చూడాలన్నదే ప్రభుత్వ వృద్దులతో మమేక మైనప్పుడు వారి చెబుతున్న మాటలు హృదయాన్ని హత్తుకుంటా యన్నారు. నెలకు పెన్షన్ల క్రింద రాయచోటి నియోజక వర్గ పరిదిలో 13కోట్లు, సంవత్సరానికి 150 కోట్లు, అదే రాష్ట్ర వ్యాప్తంగా అయితే 1900 కోట్లు ఈ నాలుగేళ్లలో లక్ష కోట్లును ప్రభుత్వం ఖర్చు పెడుతుందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

**పేదలకు వరం సియం సహాయనిధి**

సియం సహాయనిది పేద ప్రజలకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సియం సహాయ నిధి ద్వారా మంజూరైన లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రాయచోటికి చెంది సయ్యద్ కు ఒక లక్ష, బండ్లపెంటకు చెందిన పఠాన్ జెహరున్ బీకి రూ.1.50లక్షలు, బోస్ నగర్‌కు చెందిన ఊటురూరు లక్ష్మీదేవికి రూ.30వేలు చెక్కులను అందజేశారు.

# నిరాహార దీక్ష చేపట్టిన తెదేపా శ్రేణులు

### చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ

## మచ్చలేని నాయకునికి మరక అంటించడం తగదు



పీలేరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్తః

పీలేరు తెదేపా జాతీయ ప్రదాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు చంద్రబాబూనయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెదేపా కార్యాలయంలో తెదేపా శ్రేణులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు మల్లారపు రవిప్రకాష్‌నాయుడు, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ అధికార ప్రతినిధి బాబురెడ్డిలు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చి నాలుగున్నర ఏళ్లుగా ప్రజావేదిక మొదలు కొని కూల్చుడాలు వ్యక్తిగత కక్షలు తెదేపా నాయకులుపై అక్రమ అరెస్టులే తప్ప అభివద్ధి శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా శ్రేయస్సు పరమావదిగా రాష్ట్ర అభివద్ధి లక్ష్యంగా రోజుకు 18 గంటలు ప్రజలు కోసం పాటుపడి పనిచేస్తూ 14 ఏళ్లు సీఎంగా సుదీర్ఘ రాజకీయచరిత్ర కలిగిన మహోన్నత వ్యక్తిని అక్రమ కేసులతో బెదిరించడంతో జగన్‌మోహన్‌రెడ్డి వక్ర బుద్ధి బయటపడిందన్నారు. క్రమశిక్షణతో పార్టీని నడుపుతూ కార్యకర్తల్ని దిశానిర్దేశం చేస్తూ మచ్చలేకుండా ప్రపంచస్థాయికి ఎదిగిన వ్యక్తికి మరక అంటించడం సబబు కాదన్నారు. ఈకార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి టీఎల్ వెంకటేష్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి నరసింహులు మద్దతు పలికారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# మానవత్వ విలువలతో ముఖ్యమంత్రి జగన్ పాలన

### సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం : ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

రాష్ట్రంలో మానవత్వం విలువలతో సీఎం జగన్ పాలన కొనసాగిస్తున్నారని జబ్బుకు ఖర్చయిన మొత్తాన్ని సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సహాయం అందించిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కొనియాడారు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్ పర్సన్ చాంబర్ లో సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకంలో పొందుపరచని జబ్బులకు సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. అందులో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇప్పటికే కోట్ల రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించామన్నారు ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన అతి చిన్న కూరగాయల వ్యాపారి షేక్ రహంతుల్లా అలియాస్ అబ్బులు దంపతులకు ఒకే కాన్పులో కవల పిల్లలు తక్కువ బరువుతో జన్మించిన కారణంగా అనారోగ్య పాలు కావడం జరిగిందన్నారు కానీ తండ్రి అబ్బులు సుమారు 25 లక్షల 70 వేల రూపాయలతో ఆరు నెలల పాటు చికిత్స అందించాడన్నారు. పేద కుటుంబం అంత డబ్బులు ఖర్చు చేసిందంటే ఎన్నో అప్పులు చేస్తేనే సాధ్యమవుతుందన్నారు విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి అబ్బులతో కలిసి తనను సంప్రదించి విషయం తెలిపారు అన్నారు వెంటనే ఖర్చు చేసిన బిల్లులను గత చేసి తన లేఖ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి స్వయంగా ఇచ్చి బాధితులు వివరాలను పూర్తిగా చెప్పడం జరిగిందన్నారు ఎంతో పెద్ద మనసున్న సీఎం జగన్ మానవత్వం విలువలతో జబ్బుకైన ఖర్చు 25 లక్షల 70 వేల రూపాయలను మంజూరు చేసి తన గొప్పతనాన్ని చాటుకున్నారన్నారు అలాగే ఎత్తువు 4,51,000 లు ఖర్చుకాగా మొత్తం డబ్బులు సీఎం సహాయ నిధి ద్వారా అందించారని తెలిపారు. ఎంత ఖర్చు అయితే అంత డబ్బులు మంజూరు చేసిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా బాధితులు తమను ఆర్థికంగా ఆదుకున్న సీఎం కు ఎమ్మెల్యే రాచమల్లుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి కల్లూరు నాగేంద్రారెడ్డి పిట్టా బాలాజీ కమాల్ భాష తొండల దిన్నె రాజా రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించండి

### వ్యవసాయాధికారులను ప్రోత్సహించండి జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్

కడప సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో.. రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ పి. శివ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన నీటి పారుదల సలహా మండలి మరియు జిల్లా వ్యవసాయ సలహా మండలి ప్రత్యేక సమీక్ష సమావేశం ఈ సమావేశానికి జేసీ గణేష్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జలవనరుల శాఖ ఎస్.ఈ. మల్లికార్జున రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... ఆరుతడి పంటలపై దృష్టి సారించి.. చిరు ధాన్యాలు మిల్లెట్స్ సాగును పెంచడానికి రైతులను ప్రోత్స హించాలని.. జేసీ గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో...జిల్లా పరిధిలోని మొత్తం తొమ్మిది రిజర్వాయర్లన్నింటిలో కలిపి.. సాధారణ నీటి నిల్వ సామర్థ్యము 54.07 టీఎంసీల కంటే 45శాతం తక్కువగా 32.740 టీఎంసీలు మాత్రమే నీటి మట్టం ఉందన్నారు. అందులో తాగునీరు, పరిశ్రమ ల అవసరాలకు పోను.. ఆయకట్టు పరిధిలోని 66,186 ఎకరాలకు ఖరీఫ్ సాగుకు 13 టీఎంసీల నీరు అవసరం అవుతుందన్నారు.

తుంగభద్ర, శ్రీశైలం రిజర్వాయర్ నుండి నీటి విడుదల ప్రస్తుత సీజన్ లో లేనందున కేసి కెనాల్ పరిధిలో, ఎస్.ఆర్.-1 పరిధిలో నీటి లభ్యత లేనందున.. ఈ రెండు ఆయకట్టుల పరిధిలో ఈ ఖరీఫ్ సీజన్ కు నీరు అందివ్వలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రత్యామ్నాయంగా కేసి కెనాల్ నుండి అదినిమ్మాయపల్లె ఆనకట్ట ద్వారా కమలాపురం, కడప పరిధిలోని 10,000 ఎకరాలకు మాత్రమే.. ఈ ఖరీఫ్ సీజన్‌కు సాగు నీరు అందించే పరిస్థితులు ఉన్నాయన్నారు. సాగులో ఉన్న పంటలు కూడా బోర్ల ద్వారానే సాగుబడిలో ఉండడం ద్వారా.. రిజర్వాయర్ల నుండి నీరు అందుతుందన్న ఆశలు వదిలి.. ఉన్న నీటి వనరును ఖరీఫ్ సీజన్ ముగిసే వరకు జాగ్రత్తగా వాడుకోవాలని జేసీ సూచించారు. వ్యవసాయ శాఖ జిల్లా కమిటీ ఛైర్మెన్ సూచనల మేరకు.. కమలా పురం చెరువుకు లింకు చానెళ్లు, హెడ్ రెగ్యులేటర్‌ల మరమ్మతులు ఏవైనా ఉంటే... వెంటనే పూర్తి చేసి నీనిటీని నిల్వ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను జేసీ ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ... అలాగే ప్రతి ఆర్బికెలో రానున్న రబీ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన, వ్యవసాయాధికారులు ఆమోదించిన సీడ్స్, ఫెర్టిలైజర్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు.. ప్రభుత్వ పథకాల స్కీములకు సంబంధించి లబ్దిదారులకు విడుదల చేసిన లబ్ది మొత్తాన్ని.. బ్యాంకర్లు పాత బకాయిలకు జమ చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు ఛైర్మెన్ పి. శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...ఎరువులు అవసరం ఎంత ఉంది అనే అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం వర్షాలు ప్రారంభం అయితే.. బ్లాక్ గ్రామ్, బెంగాల్ గ్రామ్ పంటలను సాగు చేసేందుకు సంసిద్ధంగా ఉన్నారని.. ముందస్తు చర్యలుగా ఈ క్రాపింగ్ చేయించేం దుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వర రావు, ఎపిఎంఐపీ పీడి రవీంద్రరెడ్డి, సీఎంఎన్ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) డిపిఎం రామకృష్ణ, ఆత్మ పీడి విజయకుమారి, డీసిఓ సుభాషిణి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, మైనర్ ఇరిగేషన్ అధికారులు, పట్టు పరిశ్రమ శాఖ, ఉద్యానశాఖ, మత్స్యశాఖ, సహకార, సివిల్ సప్లై, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మల్లయ్యకొండ ఆలయ హుండీ లెక్కింపు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల సమీపంలోని మల్లయ్యకొండలో వెలసిన శ్రీభ్రమరాంబిక మహాశివుని ఆలయ హుండీ లెక్కింపు శుక్రవారం జరిపారు. ఉదయం మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఈవో రమణ, ఆలయ రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన హుండీ లెక్కించగా రూ.427641 ఆదాయం లభించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో దినదినాభివృద్ధి చెందుతుండడంతో ఆలయ హుండీ ఆదాయం ఘననీయంగా పెరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, పంపు ఆపరేటర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఉంటేనే సమాజాభివృద్ధి

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినపుడే సమాజాభివృద్ధి సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను ఎమ్మెల్యే నవాజ్‌బాషా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయం సహాయక గ్రూపుసభ్యులు స్వతాహాగా తయారుచేసిన వస్తువులను విక్రయించేందుకు మార్కెట్‌లో పెట్టడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా బంజారా బ్యాగ్స్, సిల్క్‌శారీస్, సీట్లు, పెనాయిల్, కళంకారి వివిధ రకాల వస్తువులు మెప్మాలోని గ్రూపు మహిళలు తయారు చేసి విక్రయించడం వల్ల ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. ప్రభుత్వంచే సబ్సిడీ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆర్టీసి బస్టాండులోని ఆవరణంలో ఆహా హోటల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కొనియాడారు. అనంతరం ఓటిఎస్ డాక్యుమెంట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, వైస్‌ఛైర్మెన్ నూర్‌అజాం, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు, మెప్మా సిఎంఎస్ రవి, సిఈఓలు భానప్రకాష్, మాధవి, నాగేంద్ర,వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా టిడిపి నాయకులు దీక్షలు

మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు రిమాండ్‌కు మద్దతుగా శుక్రవారం అన్నమయ్య కూడలిలో తెలుగుదేశం పార్టీ నాయకులు రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు జనసేన పార్టీ నాయకులు, సిపిఐ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే తనయులు దొమ్మలపాటి యశ్వీరాజ్, చాణిక్యతేజ్, జనసేన నాయకులు మైఫోర్స్ మహేష్, దారం అనిత, రామాంజనేయులు, సిపిఐ మురళిలు మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే చంద్రబాబునాయుడును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. బాబుకు మద్దతుగా మేము సైతం అన్న నినాదంతో నిరాహారదీక్ష చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఏద్దేవా చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.ఎం.రఫి, ఆంజినేయులు, తిరుమల, జయమ్మ, మేకల రెడ్డిశేఖర్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ దీక్షకు మద్దతుగా జనసేన నాయకులు

మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :



ఎస్‌సి వర్గీకరణ కోసం గత రెండురోజులుగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంపిఎస్ చేపడుతున్న రిలేనిరాహారదీక్షకు జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా రాందాస్‌చౌదరి, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆరేటి వాసు, జిల్లా అధికార ప్రతినిధి రవీంద్రలు మాట్లాడుతూ ఈనెల 18నుంచి 22వ తేది వరకు జరుగు పార్లమెంటు సమావేశాల్లో ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేసి రిలేదీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. ఎస్‌సి వర్గీకరణపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం ఈ దీక్షలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజా మాదిగ, రెడ్డిశేఖర్ మాదిగ, విశ్వనాథ్, నరసింహులు, రమణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకున్ని పూజిద్దాం

పర్యావరణాన్ని రక్షిస్తాం

మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :



మట్టి వినాయకున్ని పూజిస్తాం, పర్యావరణాన్ని రక్షిద్దాం అంటూ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని జిఆర్‌టి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ నందు అసోసియేషన్ అధ్యక్షులు మునిగోపాల్‌క్రిష్ణ, కార్యదర్శి కరుణాకర్, ఉపాధ్యక్షులు శకుంతలమ్మలు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడండి, మట్టి వినాయకున్ని పూజించండి అంటూ విద్యార్థులకు మట్టి వినాయక బొమ్మలను బహుకరించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి పర్యావరణం గురించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎడ్యుకేషన్ అధికారి క్రిష్ణప్ప, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటావారిపల్లెలో పోలీసుల పల్లెనిద్ర

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలంలోని కోటావారిపల్లెలో రూరల్ పోలీసులు పల్లెనిద్ర నిర్వహించారు. స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్‌పి క్రిష్ణారావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండేందుకు చిన్న సమస్యలపై గ్రామసర్పంచ్, పెద్దల సమక్షంలో పరనిష్కరించుకోవాలని సూచించారు. వర్గాలుగా ఏర్పడి సమస్యలను సృష్టిస్తే ఎంతటివారినైనా చట్టపరం గా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పోలీసులు, సిబ్బందిపాల్గొన్నారు.

# జగనన్న సురక్ష

రామసముద్రం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :

మండలంలోని అరికల పంచాయతీ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై ఎంపిడిఓ నారాయణస్వామి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు స్పెషల్ ఆఫీసర్ క్రిష్ణమూర్తి, మండల వైద్యాధికారిణి లీలావతి, ఎంఈఓ, హేమలత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఆరోగ్యసూపర్‌వైజర్లు ఏఎన్‌ఎంలు, సర్పంచ్‌లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వాల్మీకుల స్థితిగతులపై సిఎంకు వివరించండి

ఎమ్మెల్యేకు విన్నవించిన వాల్మీకి నాయకులు

మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :



రాష్ట్రంలో వాల్మీకులు ఎదుర్కొంటున్న పరిస్థితులు, స్థితిగతులపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి వివరించాలని వాల్మీకిసంఘం రాష్ట్ర అధ్యక్షులు పులిశ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయకులు తంబళ్ళపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డికి వివరించారు. శుక్రవారం వాల్మీకిసంఘం నాయకులు ఆయనను కలసి వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు సిఎం దృష్టికి తీసుకురావాలన్నారు. దేశంలోని వాల్మీకులు అందరూ ఎస్‌టిలుగా మనగడ సాగిస్తున్నారని రాష్టంలో 13జిల్లాల్లోని వాల్మీకులు 5జిల్లాల్లో ఎస్‌టిలుగానూ, 8జిల్లాల్లో బిసిలుగా ఉంటున్నారన్నారు. ఈ తారతమ్యం తొలగిస్తూ వాల్మీకులు అందరిని సమానంగా ఎస్‌టి పునరుద్దరణ చేయాల్సిందిగా వారు కోరారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వాల్మీకుల ఎస్‌టి పునరుద్దరణ చేయాల్సిందిగా కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకులు విన్నపాన్ని సిఎం దృష్టికి తీసుకెలుతానన్నారు.కార్యక్రమంలో నాయకులు ఈశ్వర్, జయసింహా, నారాయణ, కొండయ్య, చంద్రశేఖర్, తలారి రామన్న, యనమల రమణ పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలిదేవి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :

వైద్యంకోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలిదేవి తెలిపారు. ప్రపంచ రోగుల సంరక్షణా దినోత్సవాన్ని పురష్కరించుకొని శుక్రవారం ఆసుపత్రి ఎదుట ప్రతిజ్ఞ గావించారు. ఈసందర్బంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రపంచ రోగుల సంరక్షణా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తూ వారిపట్ల మర్యదపూర్వకంగా వ్యవహరించాలన్నారు.కార్యక్రమంలో ఆర్‌ఎంఓ డాక్టర్ ప్రసాద్‌రాజు, సీనియర్‌వైద్యులు హరగోపాల్, నర్సింగ్ సూపరింటెండెంట్ నాగశ్రీలత, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మిట్స్‌లో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన

జాయింట్ కమీషనర్ నాగలక్ష్మి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :



మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ జాయింట్ కమీషనర్ టి.నాగలక్ష్మి, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో ఇన్స్‌పెక్టర్ శ్రీహరిరెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ యవుతను మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉంచేందుకు ఎంతో మంది ఎన్నో విధాలుగా అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నిస్తున్నారు. మాదక ద్రవ్యాలను వాడడం వల్ల విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి తగ్గిపోయి అసలు ఏమి నేర్చుకోలేని స్థితికి చేరుకుంటారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడితే జీవితాలను ముంచేస్తుంది. ఇన్స్‌పెక్టర్ శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ యువత మత్తుకు అలవాటు పడేందుకు ప్రధాన కారణాలు తల్లిదండ్రులు పట్టించుకోకపోవడమేనని పేర్కొన్నారు. మరి కొందరు ఇండ్లల్లోని సమస్యలు, గొడవలు, తల్లిదండ్రులు, పెద్దల్లో ఎవరికో ఒకరుకు అలవాటు ఉండడం వల్ల వారిని చూసి నేర్చుకోవడం జరుగుతుందన్నారు. కళాశాలలు, విద్యాసంస్థల్లో డ్రగ్స్ నిరోదక కమిటీలను ఏర్పాటు చేసినట్లు విద్యార్థుల్లో చైతన్యం తెచ్చి మాదక ద్రవ్యాలను అరికట్టడానికి యువత సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఇంగ్లీష్ విభాగాదిపతి డాక్టర్ సమీనా, మోటివేటర్ వి.సుధాకర్ రెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల కన్వీనర్‌చే నూతన పించన్లు పంపిణీ

రామసముద్రం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు, ఎంపిపి కుసుమకుమారి, వైస్ ఎంపిపి రమణారెడ్డిల చేతుల మీదుగా నూతన ఫించన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల పెన్నిదిగా కొనియాడారు. ప్రతినెల ఒకటవతేది ఉదయాన్నే ప్రతి వాలంటీర్ పించన్ తలుపుతట్టి ఇస్తారన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ మస్తాన్, రెడ్డప్పనాయుడు, వైసిపి నాయకులు శివ, నారాయణ స్వామి, సుబ్బారెడ్డి, గెవెన్న, వాలంటీర్లు పాల్గొన్నారు.

# చంద్రబాబు బెయిల్ కోరుతూ దర్గాతో ప్రార్థనలు

రామసముద్రం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :



తెలుగుదేశం జాతీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు కావాలని కోరుతూ దర్గాలో ముస్లింలు ప్రార్థనలు చేశారు. మండలంలోని దిన్నెపల్లె మక్కాసావల్లి దర్గాలో శుక్రవారం టిడిపి నాయకులు ఒంటెల అల్తాఫ్‌బాషాల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఆయనకు బెయిల్ మంజూరు అయి విడుదల కావాలని తెలిపారు. ఈ ప్రార్థనల్లో మైనార్టీ నాయకులు రియాజ్‌బాషా, బాబా, అంజాద్, సికిందర్, అప్రిది, దర్గా మతపెద్దలురియాజ్‌బాషా, సమీర్, మఖాన్, ముజుముల్ పాల్గొన్నారు.

# బంక మట్టి గణేష్ ప్రతిమలను తయారు చేద్దాం

వాల్మీకిపురం, సెప్టెంబరు 15 ప్రభాతవార్తః 15



పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులనే తయారుచేసుకుని పూజిద్దామని హెచ్ఎం శ్రీదేవి విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠవాల ఆవరణంలో ఉపాధ్యాయులు పర్వీన్, సుధారాణిల ఆధ్వర్యంలో విద్యార్థులకు బంకమట్టితో గణేష్ ప్రతిమలు తయారుచేయడం నేర్పడంతో పాటు సాంప్రదాయాలపై అవగాహన కల్పించారు. ఈసందర్బంగా హెచ్ఎం మాట్లాడుతూ మానవ మనుగడ బాగుండాలంటే మట్టితోనే గణేష్ ప్రతిమలను తయారు చేసుకోవాలన్నారు.మట్టి తో స్వామివారిని తయారుచేసుకోవడం లేదా పసుపుతో తయారు చేసుకో వడంతో పాటు స్వామివారి పూజలో 21 రకాల ఔషద గుణాలు ఉన్న ఆకులతో స్వామిని పూజించడం లాంటి విషయాన్ని పర్యావరణాల్లో భాగమేనన్నారు. విద్యార్థులు తయారుచేసిన గణేష్ ప్రతిమలను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రహ్మకమలాలు పూసాయి

రామసముద్రం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :

మండలంలోని పెద్దకుప్పల్లె పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో నాయునివారి గిరిజమ్మ ఇంటి పెరిటిలో బ్రహ్మకమలాలు పూసాయి. ఇవి ఒకొక్క మొక్కకు 10పూవ్వులు చొప్పున విరగబూయడంతో ఆమెసంతోషాన్ని వ్యక్తం చేసింది. ఇవి ఆగస్టు, సెప్టెంబర్‌లో పూస్తున్నట్లు గిరిజమ్మతెలిపారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై గిరిజనులకు అవగాహన

పీలేరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్తః



గిరిజనులు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గిరిజన సమైక్య పీలేరు నియోజకవర్గం అధ్యక్షులు కిల్లా విజయకుమార్ అన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై గిరిజనులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం స్థానిక మండలంలోని అగ్రహారం పంచాయతీ ఎస్టీ యానాది కాలనీలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, కుల వత్తిదారులైన వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, చర్మకారులు, తాపీ పనిచేయువారు తదితర వత్తిదారులకు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకంలో శిక్షణ ఇచ్చి రుణాలు ఇవ్వబడునన్నారు. అందులో భాగంగా గిరిజనులకు పడవల తయారీ, బుట్టల తయారీ చాపలు తయారీ వల తయారీలు సెప్టెంబరు 17వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరకాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులైన అభ్యర్థులకు జిల్లా కేంద్రంలో 15 రోజులు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందనానరు. కాబట్టి పై పథకాన్ని గిరిజన యానాదులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గిరిజన యానాది నాయకులు మహేష్, పెద్దబ్బ, వెంకటేశ్వర్, హరి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నిరుపేదల సంక్షేమ ప్రభుత్వం

వాల్మీకిపురం, సెప్టెంబరు 15 ప్రభాతవార్తః



రాష్ట్రంలో కొనసాగుతుంది పెద్దల ప్రభుత్వం కాదని, ఇది నిరుపేదల వైకాపా సంక్షేమ ప్రభుత్వమని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలో ఈఏడాది 419 కొత్త పెన్షన్లు మంజూరైయ్యాయన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన పెన్షన్లను ఎమ్మెల్యే లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవరత్నాల పేరిట గడప గడపకు ఈప్రభుత్వం సంక్షేమ పథకాలను మోసుకెళ్తుందన్నారు. గతంలో పరిపాలన సాగించిన ప్రభుత్వాలు ఐదేళ్లకోసారి అర్హులకు పింఛపన్లు పంపిణీ చేశారన్నారు. అప్పట్లో ఏళ్ల తరబడి సంక్షేమ పథకాలు కోసం పేదలు ఎదురుచూసేవారన్నారు. ప్రస్తుతం ఎప్పటికప్పుడు ఈప్రభుత్వం అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు నిర్మల, సర్పంచిలు గంగులమ్మ, భాస్కర్, గుర్రప్ప, వైకాపా నాయకులు చింతల ఆనందరెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యులు చింతల శివానందరెడ్డి, ఉప సర్పంచి కేశవరెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్ నీళ్ల భాస్కర్, నాయకులు లబ్దిదారులు పాల్గొన్నారు.

# శ్రీభువన విద్యాలయంలో ముందస్తు వినాయకచవితి సంబరాలు

పీలేరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్తః

శ్రీభువన విద్యాలయంలో ముందస్తు వినాయక చవితి పండుగ సంబరాలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగాయి. శ్రీభువన విద్యాలయ కరెస్పాండెంట్ రమాదేవి, ప్రిన్సిపాల్ గుణలక్ష్మీ, వినాయకచవితి పండుగ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ప్రస్తుతం తరం పిల్లలు మన సంస్కతి, సాంప్రదాయాలను మరచిపోతున్న తరుణంలో విద్యార్థులకు వినాయకచవితి విశిష్టత, ప్రాముఖ్యత వివరించి, విద్యార్థులచేత వేషదారణ ద్వారా ప్రదర్శించారు. గణపతి గీతాలు ఆలపించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.కార్యక్రమంలో పాఠశాల బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువు దురాక్రమణ అరికట్టండి

వాల్మీకిపురం, సెప్టెంబరు 15 ప్రభాతవార్తః



మండలంలోని మూరేవాండ్లపల్లె పంచాయతీ బర్నేపల్లె చెరువును అగ్రవర్ణాలకు చెందిన కొంతమంది వ్యక్తులు 4.59 ఎకరాల భూమిని దురాక్రమణ చేశారని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శివయ్య ఆరోపించారు. బర్నేపల్లెలో దాదాపు 50 దళిత కుటుంబాలు ఉన్నాయని వీరికి స్మశాన వాటిక లేకపోవడంతో ఇక్కడే 1.50 ఎకరాల స్థలంలో కేటాయించారన్నారు. ప్రస్తుత మా స్థలాన్ని కూడా అగ్ర వర్ణాల వారు అక్రమణకు ప్పాలడుతుండటం బాధాకరమన్నారు. శుక్రవారం చెరువు ఆక్రమణకు పాల్పడుతున్న అక్రమ దారులను దళితులు అడ్డుకున్నారు. ఇప్పటికైనా స్థానిక రెవెన్యూ అధికారులు చొరవ చూపి ఆక్రమణదారులను దళితులు అడ్డుకున్నారు. ఇప్పటికైనా స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట దర్నాకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు సుధాకర్, మహేష్, రఘు, వెంకటస్వామి, రమణప్ప ,రవి తదితరులు పాల్గొన్నారు.

# వార్డులలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి

బద్వేల్ అర్బన్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:



బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో దోమలు విపరీతంగా ఉండడం వలన అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వెంటనే దోమల నివారణకు చర్యలు చేపట్టాలని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డికు డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఈ మధ్యకాలంలో వర్షాలు పడటం వలన దోమలు విపరీతంగా ఉన్నాయని దోమలు నివారణకు మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి అన్ని వార్డులలో పిచికారి ఏర్పాటు చేసి దోమలు నివారణకు చర్యలు చేపట్టాలని వారు మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేశారు సీజన్ కావడంతో చిన్న పిల్లలకు సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఒక ఇంట్లో మలేరియా టైఫాయి డ్ డెంగ్యూ చికెన్ గునియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని హాస్పిటల్ కి వెళ్లాలంటే దాదాపు పదివేల రూపాయలు ఖర్చు అవుతుందని వారు తెలిపారు. కొన్ని వార్డులలో డ్రైనేజీ సక్రమంగా లేకపోవడం వలన నీళ్లు గుంతలు గుంతలుగా ఏర్పడి నీళ్లు నిలిచిపోవడం వలన దోమలు విపరీతంగా ఉండే అవకాశం ఉందని కావున మున్సిపాలిటీ పాలకవర్గం వెంటనే స్పందించి అన్ని వార్డులలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ గంగనపల్లి నాగార్జున ఉపాధ్యక్షులు గురవయ్య ట్రెజరర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్‌పాదయాత్రకు సంఘీభావం తెలిపిన శ్రీనివాసరెడ్డి

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :



టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి చేపట్టిన తిరుమల కాలినడక యాత్రకు టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస్ రెడ్డి, కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఆర్ మాధవిలు సంఘీభావం తెలిపారు. శుక్రవారం ప్రవీణ్ తిరుమల కాలినడక యాత్రలో భాగంగా నందలూరులో కలుసుకొని అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టులు తీవ్రంగా ఖండిస్తూ బెయిల్ పై విడుదల కావాలని ప్రవీణ్ కుమార్ రెడ్డి తిరుమలకు కాలినడకన పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని వారు రాష్టంలో వైసిపి అరాచక పాలన కొనసాగుతుందని ఆ దేవదేవుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తడి, పొడి చెత్తతో సంపద సృష్టించాలి

– డీపీవో ధనలక్ష్మి

కలికిరి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:



మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల ప్రజల నుంచి సేకరిస్తున్న తడి, పొడి చెత్తతో సంపదను సృష్టించి తద్వారా వచ్చే నిధులతో పంచాయతీలను మరింత అభివృద్ధి చేయాలని అన్నమయ్య జిల్లా డీపీవో ధనలక్ష్మి పంచాయతీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కె.వి.పల్లి, కలికిరిలోని మర్రికుంటపల్లె పంచాయతీలో డీపీవో పర్యటించారు. ఈ సందర్భంగా మర్రికుంటపల్లె పంచాయతీలోని డంపింగ్ యార్డును సందర్శించి తడి, పొడి చెత్తను పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ పంచాయతీలను గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు తడి, పొడి చెత్తను క్లాత్ మిత్రలకు అందించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మర్రికుంట పల్లె పంచాయతీ క్యారీలైన్ పరిశీలించి పంచాయతీ రికార్డులను తనిఖీ చేసి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాయత్రి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేసిన ప్రాజెక్టు డైరెక్టర్

కలికిరి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలోని పాత హరిజనవాడకు చెందిన అంగన్‌వాడీ సెంటర్‌ను అన్నమయ్య జిల్లా శిశుసంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ధనలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్‌కు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అందుతుందా లేదా అని ఆరా తీశారు. అనంతరం చిన్నారులకు సంబంధించి రికార్డులు పరిశీలించారు. సెంటరులో చిన్నారులకు, గర్భవతులు, బాలింతలకు ఐసీడీఎస్ సిబ్బంది అందిస్తున్న సేవలపై పీడీ ధనలక్ష్మి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సత్తాజ్, కార్యకర్త వాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే ప్రారంభం

దువ్వూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎడమడక గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించినట్లు ఎంపీడీవవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఎవరికైనా ఎటువంటి వ్యాధులేమైనా ఉన్నాయా అని సేకరించారు. ఈనెల 31 వరకు సర్వే ఉంటుందని వచ్చే నెల 1 నుంచి జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సచివాలయ పరిధిలో వైద్యశిబిరాలు నిర్వహిస్తామన్నారు. వాలంటీర్లకు సహకరించి ఆరోగ్య సమస్యలుంటే తెలపాలన్నారు.

# నెమలి పింఛ అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:



పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో వెలసిన శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు సబ్‌జైలు సూపరింటెండెంట్ శ్రీహరి మార్కెట్ యార్డు ఛైర్మన్ పబ్బతి చంద్రశేఖర్, వి.నాగభూషణం, సుబ్బరాజుల ఆధ్వర్యంలో తెల్లవారుజామునే కనకదుర్గమ్మ అమ్మవారికి వివిధ రకాల పూజలు వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి కనక దుర్గమ్మ వారికి చేపట్టిన నెమలి పింఛం అలంకారం పలువురు భక్తులను ఆకట్టుకుంది. భక్తులు అమ్మవారిని దర్శించుకొని కాయ, కర్పూరం సమర్పించి తమ మొక్కులు సమర్పించుకున్నారు. భక్తులకు కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలి



– వైద్యాధికారి చిన్నరెడ్డప్ప

కలికిరి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత వైద్య సేవలు అందించాలని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడికుర్తి పీహెచ్‌సీ వైద్యాధికారి డా.చిన్నరెడ్డప్ప పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఈనెల 15 నుంచి ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, వాలంటీర్లు సంయుక్తంగా ఇంటింటికి వెళ్లి 7 రకాలకు సంబంధించి వ్యాధులపై సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో జబ్బులతో బాధపడుతున్న రోగులను గుర్తించి ఈనెల 30 నుంచి జగనన్న సురక్ష హెల్త్ క్యాంప్‌లు నిర్వహించి వైద్యాధికారితో పాటు స్పెషలిస్ట్ వైద్యులతో వారికి చికిత్సలు నిర్వహించి వైద్యసేవలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వైద్యాధికారి తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతానికి ప్రజలు,ప్రజజా ప్రతినిధులు, వైద్యశాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# రెండవ రోజు ఎమ్మార్పీయస్, ఎంఎస్‌పీ రిలే నిరాహారదీక్షలు ప్రారంభం

ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్

కేవి.పల్లె, సెప్టెంబరు 15 ప్రభాతవార్తః



మహాజన నేత మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కొరకై మండల తహశీల్దారు కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు నిర్వహిస్తున్నారు. ఎమ్మార్పీయస్ సలహాదారు ముల్లంగి గురవయ్య, శ్రీనివాసులు, ఎంఎస్‌పీ మండల కన్వీనర్ దొడ్డి వెంకటాచలపతి, ఎమ్మార్పీయస్ మండల ఇన్‌చార్జి వంగళ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు గురువారం ప్రారంభించడం జరిగింది. ఈదీక్ష శిబిరంలో ముఖ్య అతిధులుగా గండికోట వెంకటేష్ హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరుగు ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను చట్టబద్ధత కల్పించాలని డిమాండు చేస్తూ మాదిగ ఉపకులాలకు విద్యా ఉద్యోగ రంగాల్లో సంపూర్ణతమైన న్యాయం చేసే దిశగా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి పార్టీ ఎంపీలు ద్వారా కచ్చితంగా మాదిగలకు మాదిగ ఉపకులాలకు న్యాయం చేసే దిశగా భాజాపా పై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా వైఎస్సార్ సీపీ ఎంపీలకు సూచన ఇవ్వాలని జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకుంటూ తెలియజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీయస్ గౌరవ సలహాదారులు ముల్లంగి గురవయ్య, ఎంఎస్‌పీ సలహాదారు అమతపురి నాగేశ్వర, వెంకటరమణ, హేమంతకుమార్, శ్రీరాములు, వీరాంజనేయులు, మదనమోహన్, పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం

తంబళ్లపల్లె, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి మానసిక ఉల్లాసంతోపాటు భవిష్యత్తులో వారికి క్రీడ లు పునాదిగా నిలుస్తాయని ఎంఈవో త్యాగరాజు తెలిపారు. శుక్రవారం జడ్పీ హైస్కూల్లో మండల స్థాయి క్రీడల్లో భాగంగా వాలీబాల్, ఖోఖో, టెన్నీకాయిట్ పోటీలు నిర్వహించారు. ఇందులో తంబళ్లపల్లె మోడల్ స్కూలు విద్యార్థులు ఖోఖోలో రాణించి తమ ప్రతిభను చాటారు. శనివారం మండల స్థాయి అండర్–14, 17 పోటీలు ముగించి బహుమతి ప్రదానం జరుగుతుందన్నారు. క్రీడాపోటీలలో తంబళ్లపల్లె, కన్నెమడుగు హెడ్మాస్టర్లు శ్రీనివాసులు, మదనమోహన్, ఉపాధ్యాయులు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చిన్నారుల వైద్యసేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**– జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఉషశ్రీ**

**కలికిరి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**



గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారుల వైద్య సేవల పట్ల వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ ఉషశ్రీ వైద్యసిబ్బంది దిని ఆదేశించారు. శుక్రవారం మర్రికుంటపల్లె, పల్లఓలు పంచాయతీల్లో జరుగుతున్న ఇమ్యునైజేషన్ కార్యక్రమాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమంలో అర్హులైన చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు వేయాలన్నారు. అదే విధంగా మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడికుర్తి వైద్యాధికారి చిన్నరెడ్డప్ప, హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, ఏఎన్ఎం రమాదేవి ఆశా కార్యకర్త సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో ఘనంగా ఇంజినీర్స్‌డే

**ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**

సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో సెప్టెంబరు 15న ఇంజినీరింగ్ పితామహుడు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ ఇంజినీరింగ్ డే జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.రమేష్ (రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజినీర్, కడప)ఇరిగేషన్ సర్కిల్ మరియు గౌరవ అతిథిగా విచ్చేసిన సూపరింటెండెంట్ ఇంజినీర్ కె.శ్రీనివాసులు మోక్షగుండం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమయపాలన, అంకిత భావం కలిగి ఉండాలన్నారు. చీఫ్ గెస్ట్ రమేష్ మాట్లాడుతూ విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు సాంకేతికరంగంలో కొత్తగా ఆలోచన చేసి దేశ ప్రగతికి మీ వంతు కృషి చేయాలన్నారు. గౌరవ అతిథి శ్రీనివాసులు మాట్లాడుతూ మన జీవితంలో ఏదైనా సాధించాలంటే ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండను మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధి చేస్తాం

**– ఏపీ టూరిజం రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్**

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సూచనలతో ఓ మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర టూరిజం రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మల్లయ్య కొండలో ఏపీ టూరిజం ఉన్నతాధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా తొలుత శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గౌరమ్మ గుడి వ్యూ పాయింట్ నుంచి ఈత చెట్టు కుప్ప వరకు రోప్ వే నిర్మాణం, టూరిజం, గెస్ట్ హౌస్‌లు, కమ్యూనిటీ హాలు,కల్యాణ మండపం నిర్మాణాలతో పాటు అందమైన పార్కులు, పూల మొక్కలు పెంచి పర్యాటకులకు కనువిందు కలిగేలా నిర్మాణాలు చేపడతామన్నారు మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి , ఆలయ ఈవో రమణ, రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట, సర్పంచ్ శ్రీనివాసులు, పాలకమండలి సభ్యులతో మల్లయ్యకొండలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పర్యాటకుల సౌకర్యాల ఏర్పాటుపై టూరిజం అధికారులతో చర్చించారు. కొండ అభివృద్ధికి సీఎం జగన్, ఎంపీ మిథున్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిల సహకారంతో మరింత అభివృద్ధికి టూరిజం శాఖాధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం కన్సల్‌టెంట్ రమేష్, ఆర్కిటెక్ సునీల్‌కుమార్‌రెడ్డి, డీఈ శ్రీనివాసులు, రాజేష్, ఫారెస్టు అదికారి రాజారెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

**దువ్వూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**



కుల మత రాజకీయ పార్టీలకతీతంగా జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మీర్జగాన్‌పల్లె, సంగటిదిమ్మాయపల్లె, అరుంధతీవాడలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ విధంగా ప్రజలకు అందుతున్నాయన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు ఒక్కో ఇంటికి ఏ మేరకు ఎంత పథకాల ద్వారా వారి ఖాతాలో జమ అయ్యిందనే విషయాలు తెలిపారు. ప్రతి కుటుంబానికి లబ్ధి చూకూరిందన్నారు. కొందరు సిమెంటు రోడ్లు వేయాలని కోరగా గడప గడపకు మన ప్రభుత్వంలో సచివాలయానికి రూ.20 లక్షలు కేటాయించారని ఆ నిధులతో రోడ్లు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, ఎంపీటీసీ ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రమాకుమారి, వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలకు ప్రాధాన్యత

**పులివెందుల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :**



ప్రజలకు ఆరోగ్య సేవలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను కల్పించడం జరుగుతోందని మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలపై మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలరు కొండలరావు, ఇతర వైకాపా నాయకుల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగానే ఆరోగ్య సేవలను మరింత విస్తృతం చేస్తూ ఇతర రాష్ట్రాలలో కూడా సేవలు అందించడం జరుగుతోందన్నారు. స్థానికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మరింత బలపరుస్తూ విలేజ్ క్లినిక్‌లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. వీటన్నింటినీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్నపల్లె కిషోర్, వైకాపా నాయకులు నారాయణస్వామి, చంద్రమౌళి, రసూల్, సోఫాల వీరా, సంపత్, దశరథరామిరెడ్డి, నాగబాబు, బాష, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సు

**కడప లీగల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**

ర్యాగింగ్ వల్ల చెడు ప్రభావాలు, విద్యా సంస్థల్లో ర్యాగింగ్‌ను నిషేధించడంతో పాటు విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపే శిక్షార్హ నిబంధనలు తదితర అంశాలపై శుక్రవారం అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ ఎం.ప్రదీప్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. చెన్నూరు మండలం చిన్నమాచుపల్లెలోని గ్లోబల్ ఇంజినీరింగ్ కాలేజీలో చెడు వ్యసనాలపై శిక్షార్హులవుతారని పలు చట్టాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సహాయం గురించి ఆయన వివరించారు. ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్న వైఎస్ఆర్‌సీపీ



**పులివెందుల రూరల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :**

వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నట్లు పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పులివెందులలో టీడీపీ నాయకులు శుక్రవారం రెండోరోజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న వారికి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి పూలమాలలు వేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు త్వరలోనే వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారన్నారు. నాయకుల అరెస్టుతో శ్రేణులను భయపెట్టాలనుకోవడం వారి భ్రమే అన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న బాబు అరెస్టుకు నిరసనగా ఇతర రాష్ట్రాల్లో కూడా ఐటీ ఉద్యోగులు, యువత రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు తెలుపుతుడటం చంద్రబాబుపై వారికి ఉన్న నమ్మకమే అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి కృషి చేయాలి


**వేంపల్లె, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :**



సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని కడప, కర్నూలు పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ విభాగం ఈఈ పి.నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్.కె. వ్యాలీ ట్రిపుల్‌ఐటీలో విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మనిషి మేధస్సుకు శాస్త్రీయత తోడైతే మహాద్భుతాలు సృష్టించవచ్చని నిరూపించిన మహనీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని కొనియాడారు. సివిల్ ఇంజినీరుగా, ఆర్థికవేత్తగా, నీటియాజమాన్య నిపుణుడిగా, అనేక డ్యాముల నిర్మాతగా, బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి దేశ ఆర్థిక పరిపుష్టికి, భారతావనికి మరియు ప్రపంచ ప్రగతికి బలమైన పునాది వేసిన వ్యక్తి అని కొనియాడారు.

## వినాయక విగ్రహాలకు అనుమతి తప్పని సరి

**రామాపురం,సప్టంబర్15,ప్రభాత వార్త:**



మంవలంలోని 13 గ్రామ పంచాయతీలలో వినాయక విగ్రహాలు పెట్టే ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై కొండారెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యలకు సమావేశం నిర్వహించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన భాద్యత ఉత్సవ కమిటీలదే అని అన్నారు. ఎక్కడా కూడా అశ్లీల నృత్యాలు చేయరాదన్నారు.

## బీడు భూములు సస్యశ్యామలం చేసిన మహనీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య

**ఘనంగా ఇంజనీర్స్ డే**

**రాయచోటి,సప్టంబర్15,ప్రభాత వార్త:**



భారత దేశంలో బీడు భూములను సస్యశ్యామలం చేయడానికి అనేక ప్రాజెక్టులు నిర్మాణానికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహనీయుడు మోక్షగుండం విశ్వేస్వరయ్య అని అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపల్ అసిస్టెంటు ఇంజనీరు వెంకట క్రిష్టా రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం భారతరత్న స్ మోక్షగుండం విశ్వేస్వరయ్య 162వ జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అధిదిగా హజరయ్యారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేస్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పునరుత్పాదక వనరుల పైన పరిశోదనలు చేసి ఆ విభాగంలో భవిష్యత్ తరాలకు ఎదురయ్యే ఇందన సమస్యలకు పరిష్కార మార్గం దిశగా అడుగులు వేయాలని యువ ఇంజనీర్లుకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

**గాలివీడు, సెప్టెంబర్ 15(ప్రభాతవార్త):**



వినాయకచవితి పర్వదినం సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ వెంకటశివకుమార్ తెలిపారు. వినాయక విగ్రహాల ఏర్పాటులో భాగంగా మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటచేసుకోకుండా ముందస్తు పోలీసుల అనుమతులు తప్పనిసరి అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విగ్రహాల ఏర్పాటు నిమజ్జనం వేడుకలు నిర్వహణకు పూర్తిగా ఉత్సవ కమిటీలు బాధ్యతలు వహించాల్సి ఉంటుందన్నారు. విగ్రహ ఏర్పాటుకు బలవంతపు వసూళ్లు, డీజే, రంగులు చల్లడం నిషిద్ధం అన్నారు. మైక్‌సెట్‌కు ఉన్నతాదికారుల నుండి అనుమతి తీసుకోవాలన్నారు. మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయడంతో పాటు ఆయా గ్రామాల చెరువుకుంటల్లో నిమజ్జనం చేసుకోవాలన్నారు.

## సీఎస్ఆర్ విద్యార్థులను అభినందించిన జేసీ ఫర్మాన్ అహ్మద్

**పీలేరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్తః**



సీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న బీఎస్సీ విద్యార్థులు అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ అభినందించారు. విద్యార్థులు తమ రెండవ సంవత్సరంలోని ఇంటెన్షిప్‌లో భాగంగా అన్నమయ్య జిల్లా ఉద్యానశాఖ , ఏపీ మాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న పీలేరు రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా కేంద్రం ప్రభుత్వం అందిస్తున్న పీఎంఎఫ్ఎంఈ, పీఎంఈజీపీ పథకాలను క్షేత్రస్థాయిలో మహిళా సంఘాలకు నిరుద్యోగ యువతీ యువకులకు రైతులకు మరియు డిగ్రీ కళాశాలలనూ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈవిషయాన్ని జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు బోదేషావలి ద్వారా తెలుసుకుని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ విద్యార్థులను తన కార్యాలయానికి పిలిపించుకుని అభినందించారు. కళాశాలలో చదువుతోపాటు సామాజిక అంశాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలపై కూడా అవగాహన కల్పించే విధంగా కషిచేస్తున్న సీఎస్ఆర్ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ విజయభాస్కర్‌రెడ్డిని అభినందించారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ చేతులు మీదుగా విద్యార్థులు సర్టిఫికేట్లును అందుకున్నారు. ఈకార్యక్రమంలో మండలి ఛైర్మన్ సుకుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బోదేషావలి, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం పదిలం

**చిట్వేలి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త**



సంపూర్ణ ఆరోగ్యం ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలు తినడంతోనే చేకూరుతుందని చిట్వేలి మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ అన్నారు. శుక్రవారం నేతివారిపల్లెలో మండల ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ చిన్న రెడ్డప్ప ఆధ్వర్యంలో మహిళా సంఘం సభ్యులకు, రైతులకు ద్రవ, ఘన జీవామృతంను తయారు చేసి చూపించారు. అధిక పెట్టుబడులను తగ్గించుకుని మంచి ఆరోగ్యాన్ని పొందించుకోవాలంటే ప్రతిఒక్కరు ప్రకృతి వ్యవసాయం చేయాలని చిన్నరెడ్డప్ప అనాన్రు. ప్రకృతి వ్యవసాయంతో భూమి సారవంతమవుతుందని, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుంటుందని రసాయన ఎరువులతో తాత్కాలికంగా ప్రయోజనం తప్ప దీర్ఘకాలంలో భూమి శక్తిని కోల్పోతుందని అన్నారు. అత్యధిక పిచికారి మందులతో భూమికి మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తాయని అన్నారు. యేడాది పొడవునా ప్రతిరైతు పంటల సాగు చేసుకోవాలని ప్రతి మహిళ ఇంటివద్దే పెరటి తోటలను పెంచుకోవాలని యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటరామిరెడ్డి, బుజ్జమ్మ తదితరులు రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు రైతులు, గ్రామస్థాయి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళులు

**నందలూరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్త**



నందలూరు లయన్స్‌క్లబ్, వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్‌డే సందర్భంగా డాక్టర్ విజయభాస్కర్‌రావు సమావేశం మందిరం నందు ప్రముఖ ఇంజనీరు స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్భంగా శుక్రవారం ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చీఫ్‌కన్సల్టెంట్ సౌత్‌సెంట్రల్ రైల్వేడాక్టర్ లయన్ శ్రీ బచ్చు జయభాస్కర్‌రావు మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య ప్రముఖ ఇంజనీర్‌గా దేశానికి ఎనలేని సేవలతో పాటు మంచి కీర్తి ప్రతిష్ఠలు తేవడమేగాకుండా ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వంలో కూడా వీరి ఇంజనీరింగ్ నైపుణ్యానికి అబ్బురపడి శభాష్ అనే కొనియాడడం జరిగిందని ప్రభుత్వం ధనం ఒకరూపాయి కూడా వృధా ఖర్చులేకుండా ఎంతవరకు దాని అవసరమో అంతమేర ఖర్చు చేసి ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టులను ఆయన నిర్మించడం జరిగింది. అంతేగాకుండా అప్పటి ఆయన నిజాయితిని ఇప్పటివారందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. తదుపరి సీనియర్ లయన్ మన్యం రామ్మోహన్ మాట్లాడుతూ నేటి యువత డిగ్రీల కోసం కాకుండా శ్రీమోక్షగుండం విశ్వేశ్వరయ్యలాంటి వారి స్ఫూర్తిని తీసుకొని నేటి యువత ఆలోచనలకు పదును పెట్టి ప్రతిష్ఠమైనటువంటి ప్రభుత్వ, ప్రైవేటు పనుల విషయంలో నైపుణ్యం సాధించాలని తెలుపుతూ ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్ కుర్రా మణియాదవ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి నరసింహులు, లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ శ్యామనబోయిన గురుప్రసాద్, వాకర్స్‌క్లబ్ ప్రెసిడెంట్ మోదపోతుల రాము, క్లబ్ జాయింట్ సెక్రటరి గంధం గంగాధర్, క్లబ్ అడ్మిన్ గుండు సురేష్, మన్యం యశ్వంత్‌లు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలును వెంటనే పరిష్కరించండి

**జాయింట్ కలెక్టర్ అహ్మద్ ఖాన్**

**కేవి.పల్లె, సెప్టెంబరు 15 ప్రభాతవార్తః**



ప్రజల సమస్యలు సత్వరమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం కేవి.పల్లె మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా జేసీ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్ , ఆర్డీవో రంగస్వామి, పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధ్‌రెడ్డిలు హాజరైనారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమం జగనన్నకు చెబుదాం అని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఈకార్యక్రమం ద్వారా సమస్యలకు పరిష్కారం చూపిస్తామని తెలిపారు. కేవి.పల్లె మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానంగా భూములు , దారి, ఇల్లకు సంబంధించిన సమస్యలపై అత్యధికంగా అర్జీలు రావడం , సమావేశ ప్రాంగణం అర్జీదారులతో కిక్కిరిసింది.కేవి.పల్లె మండలంలోని ఎస్సీ గ్రామాలకు దారి, స్మశాన వాటిక , జగనన్న వసతిగృహాలకు తదితర సమస్యలపై ఎంఎస్‌పీ నాయకులు సురేష్‌కుమార్ మండలంలో యధావిధిగా ఎస్సీ మానిటరింగ్ సమావేశం నిర్వహించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ గజ్జల శ్రుతి శీనురెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, ఎంపీపీ ఈశ్వరమ్మ, మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి,యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు పెద్దిరెడ్డి ద్వారకనాధరెడ్డి, సీనియర్ నాయకులు యర్రంరెడ్డి, సుబ్బారెడ్డి, రామకొండారెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ సతీష్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ జయరామచంద్రయ్య, మోహన్‌రెడ్డి, కోఆప్షన్‌సభ్యులు సైఫుల్లాఖాన్, తహశీల్దారు నరసింహులు, ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## దూదేకుల నూర్‌బాషాలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రొద్దుటూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో దూదేకుల నూర్ భాషాల కు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ శాసనస భకు పోటీ చేసే అవకాశం కల్పించాలని ప్రొద్దుటూరు నూర్ భాషా దూదేకుల సంఘం సీనియర్ నాయకులు గౌతమి ఇంజనీరింగ్ కళాశాల అధినేత నాగూర్ వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి లు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నూ ర్ భాషా దూదేకుల సంఘం వ్యవస్థాపకు లు అనంతపురం మాజీ మున్సిపల్ ఛైర్మన్ నూర్ అహ్మదును వారు కలిశారు. ఈ సందర్భంగా నూర్ భాషా దూదేకుల సంఘం స్థితిగతులపై చర్చించారు. కుల అభివృద్ధి జరగాలంటే తప్పనిసరిగా రాజకీయ ప్రాధాన్యత అవసరమని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. పగిడాల దస్తగిరి మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున నూర్ భాషాలకు ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీలో అవకాశం కల్పిస్తే నూర్ భాషా సోదరులందరూ జగన్ మోహన్ రెడ్డి ని మరొకసారి సీఎం ఎన్నుకునేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. ఈ విషయంపై నాగూర్, నూర్ మహమ్మద్, దృశ్య కలల అకాడమీ డైరెక్టర్ హుస్సేన్ లు ఏకీభవించినట్లు తెలిపారు. అనంతరం నూర్ మహమ్మద్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు ఆయిల్ మిల్లు ఓబులేసు, అజ్మతుల్లా, బాదుల్లా, పెద్ద ఓబన్న, దస్తగిరి, వి ఖాదర్బాషా, కే రాజా హుస్సేన్,ఎం దావూద్,మరియు ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

**వీరపునాయునిపల్లె, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :**



పంట నమోదు చేసుకున్న రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని వీరపునాయునిపల్లె మండల వ్యవసాయాధికారి శ్యాంబాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని తలపనూరు, ఉరుటూరు రైతు భరోసా కేంద్రాలలో జరుగుతున్న ఈ-కేవైసీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 3727మంది రైతులకు గాను 12502 ఎకరాలలో పంటల నమోదు జరిగిందన్నారు. ఈకేవైసీ పూర్తి చేసుకుంటేనే పంట నమోదు పూర్తయినట్లు అని రైతులకు వివరించాలని తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వంలో గడప గడపకు సంక్షేమ పథకాల వెల్లువ

**– జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటి వద్దకే పథకాలు**

**– ఎమ్మెల్యే డా.సుధ**

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని జగనన్న ఆరోగ్య సురక్ష బృహత్తర కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ ఇంటి వద్దకే వైద్య సేవలు అందించే లక్ష్యంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సుధా మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డిలు, స్టేట్ సివిల్ సప్లయర్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర రామిరెడ్డిలు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని వల్లెలవారిపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే డా.సుధా మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందజేశామని తెలిపారు. ఇంటింటికి తిరిగి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు అందించే సేవలు ఆమె వివరించారు. అనారోగ్య బాధితులను చేయి పట్టి నడిపించే వ్యవస్థకు నాంది ఈ జగనన్న ఆరోగ్య సురక్ష అన్నారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రతి గడప వద్దకే వాలంటరీ వ్యవస్థ ద్వారా అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం పెద్దపీట వేశారన్నారు. మరోసారి సీఎంగా జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాలు ఎంత మేరకు లబ్ధి చేకూరిందో వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కల్లూరి వెంకట కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, బూత్‌కన్వీనర్లు సుబ్బారెడ్డి, చెంచయ్య, వెంకట సుబ్బయ్యతో పాటు వెంకటసుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పొట్టి సుబ్బారెడ్డి, మల్లికార్జున, శివకోటిరెడ్డి, సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సుధాకర్, పలువురు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో కేసీ సుబ్బారావుకు ఘన సన్మానం

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**



యోగివేమన యూనివర్శిటీ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన కొండపల్లి చిన్న సుబ్బారావు వారి సతీమణి ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు దేవి దంపతులను శుక్రవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవీ సుబ్బారావు, సెక్రటరీ నాగరాజా, ట్రెజరర్ చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీలు సగలా సురేష్‌బాబు, వైభవ్‌ప్రసాద్, వైస్‌ప్రెసిడెంట్‌లు మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లు, పలువురు కమిటీ సభ్యులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందించారు. అనంతరం అధ్యక్షులు కేవీ సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు పీవీఎన్ ప్రసాద్‌మాట్లాడుతూ కొండపల్లి చిన్న సుబ్బారావు అనేక సంవత్సరాలుగా పట్టణంలో ఆర్యవైశ్య కమ్యూనిటీలో నిరుపేద వైశ్యులకు చేయూతనిస్తూ అమ్మవారిశాల అధ్యక్షులుగా కూడా వారి కాల పరిమితిలో ఎంతగానో దాతల సహకారంతో అభివృద్ధి చేశారన్నారు. వారి సేవలు గుర్తించి యోవేవి ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ మెంబర్‌గా కొండపల్లి సుబ్బారావును నియమించడం సంతోషకరమన్నారు. పేద విద్యార్థులకు యూనివర్శిటీలో అవకాశం కల్పించి విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం పలువురు కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పబ్బతి చక్రపాణి, సుదాకర్, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, కృష్ణయ్య, పుల్లయ్య, మరియాల సుబ్బయ్య, గోవిందు, సత్యం, జూటూరు రవికుమార్, సుభాష్, పబ్బతి సురేంద్రబాబు, కలిశెట్టి సుబ్బారావు, వెంకటేశ్వర్లుతో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడికి ఆయుష్మాన్ భారత్

**లక్కిరెడ్డిపల్లె,సప్టంబర్15,ప్రభాత వార్త:**



వైద్య రంగంలో ఆయుష్మాన్ భారత్ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టనుందని లక్కిరెడ్డిపల్లె మండల సామాజిక ఆరోగ్య కేంద్రం ఇన్‌ఛార్జ్ ధరణీ కుమార్ పేర్కొన్నారు. నేటి నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు ప్రతి శనివారం 5మంది స్పెషలిస్టు డాక్టర్లచే వైద్య సేవలు అందంచబడుతాయని తెలిపారు. ఈ సేవలలో భాగంగా ప్రసూతి, ఈయన్‌టి జనరల్ సర్జరీ, సైక్రియాటిస్ట్, పిడియాట్రిక్స్ విభాగాలకు సంబంధించిన రోగాలకు వైద్యశేవలు అందిచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమము ద్వారా పేద ప్రజలు లబ్ధి పొందుతారని తెలిపారు. కార్యక్రమమంలో వైద్యులు కీర్తి రెడ్డి, సజ్జత్ నవాజ్,జీవన్ భరత్ కుమార్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు కోసం తిరుమలకు పాదయాత్ర

**రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త**



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జైలు నుండి సురక్షితంగా వచ్చేందుకు తాను, తెలుగు దేశంపార్టీ అభిమానులు, కార్యకర్తలతో ఆదివారం ఉదయం రైల్వేకోడూరు తన పార్టీ కార్యాలయం నుంచి కాలిబాటన తిరుమలకు బయలుదేరనున్నట్లు రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తనకు దైవం లాంటి మహానాయకులు నారా చంద్రబాబునాయుడు జైలునుండి కడిగిన ముత్యంలా బయటకు రావాలని కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామికి పాదయాత్ర ద్వారా మొక్కులు చెల్లించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కుక్కలదొడ్డి నుండి అన్నమయ్య కాలిబాట ద్వారా పాదయాత్రను కొనసాగించి కలియుగ ప్రత్యక్షదైవానికి మొక్కులు చెల్లించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కూని చంద్రయ్య, కస్తూరి దినేష్, సూర్యప్రకాష్‌నాయుడు, చిగురుపాటి శంకర, హరి, నియోజకవర్గానికి చెందిన తెలుగు యువత బృందం పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో వీరగాధ-3 చిత్రలేఖనం కార్యక్రమం

**చిన్నమండెం, సెప్టెంబర్ 15ప్రభాతవార్త:**

ఆదర్శ పాఠశాలలో శుక్రవారం వీరగాధ-3 చిత్రలేఖనం కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ విద్యామార్గదర్శకాలైన అమరవీరుల సంస్మరణయే నేటి విలువతో కూడిన విద్యాబోధన అని, దేశనాయకులు, స్వాతంత్ర్యపోరాట ఉద్యమాల త్యాగాల ఫలితమే నేటి భారతావని ప్రిన్సిపల్ వి.రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పివో మాట్లాడుతూ 9, 10 తరగతులు విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు వీరగాధ-3 మాధ్యమం ద్వారా మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల వరకు పైకి ఎదిగి తద్వారా తమ నైపుణ్యాలను వృద్ధి పరచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ కోసం డాక్యుమెంటరి

**చిన్నమండెం, సెప్టెంబర్ 15ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దేవగుడిపల్లె గ్రామం జల్లావాండ్లపల్లె సమీపంలోని శ్రీ మండెం లక్ష్మీ నరసింహస్వామి ఆలయం పునరుద్ధరణ పనుల్లో భాగంగా దేవాదాయ శాఖ సహాయ స్థపతి దుర్గాప్రసాద్ శుక్రవారం డాక్యుమెంటరి నమోదు చేశారు. ఆలయ పునరుద్ధరణకు దేవదాయ శాఖ రూ.1.25 కోట్లను మంజూరు చేసింది. గత నెలలో టెండర్ల పక్రియ పూర్తయింది. ఈ ఆలయం పురావస్తు శాఖ పరిధిలోనిది కావడంతో ప్రస్తుతం ఎలా ఆలయం ఉంటుందో అదే విధంగా నిర్మాణం చేయాలని నిర్ణయించారు.కార్యక్రమంలో సిబ్బంది పెద్దయ్య పాల్గొన్నారు.